RNI No: TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 224 పేజీలు - 08 సోమవారం 07 జులై 2025



## కేంద్రం నుంచి ఏకాణా తీసుకొచ్చారా?: పొన్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 06:** తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు రాసిన లేఖ గురువింద గింజ సామెతను గుర్తు చేసే విధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు రాసిన లేఖపై పొన్నం స్పందించారు. తెలంగాణకు 11 సంవత్సరాల నుంచి ఏం చేశారని బిజెపి నాయకులను ప్రశ్నించారు. తెలంగాణకు ఇప్పటివరకు ఒక్క రూపాయి మోడీ ప్రభుత్వం ఇవ్వలేదని, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి ఏం చేస్తున్నారని పొన్నం ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందని ఏమైందని నిలదీశారు. పాలమూరు - రంగా రెడ్డి ఎత్తిపోతలకి జాతీయ హెూదా ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తుంది ఎవరు?, పోలవరం ముంపుతో సంబంధం లేని ఐదు పంచాయతీలను ఎందుకు విలీనం చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు.



## నేడు మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్ర మంత్రులతో భేటీ
- ఏఐసీసీ పెద్దలతో సమావేశం


**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 06:** రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు, సమాలోచనలు జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. అలాగే పార్టీ సంస్థాగత అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు ఏఐసీసీ పెద్దలతోనూ సమావేశమై చర్చించనున్నారు. ప్రభుత్వ పదవులకు సంబంధించి ఇటీవల తీసుకున్న మంత్రిమండలి నిర్ణయాలు, తదనంతర చర్యలు, పార్టీ పదవుల నియామకాల జాబితాపై ఈ సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమాలోచనలు జరిపి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉండనున్నారు.

# బీజేపీ, నితీశ్‌కుమార్ బీహార్‌ను నేరాలకు అడ్డాగా మార్చారు

- రాహుల్‌గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 06:** బీజేపీ పైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీఆగ్రహం వ్యక్తంచేశారు. బీహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. నితీశ్ కుమార్, బీజేపీ కలిసి రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చాయని మండి పడ్డారు. ఇప్పుడు బీహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో ఉందని, రాష్ట్రంలో నేరాలు జరగడమ నేది సాధారణంగా మారిపోయిందని రాహుల్‌గాంధీ విమర్శిం చారు. నేరాలను నిర్మూలిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటు వేయొద్దని సూచించారు. దారుణాలను, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతివైపు అడుగులు వేసే సమయం బీహార్‌కు వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వ మార్పు కోసమేగాక రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయనే విషయాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.కాగా పట్నాలోని గాంధీమైదాన్ ఠాణా పరిధిలోగల రామ్‌గులాం చౌక్ పనాష్ హెూటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణహత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో తన ఇంటికి చేరుకున్న ఆయన కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో ఖేమ్కా అక్కడికక్కడే మృతిచెందాడు.ఈ హత్య బీహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ స్పందించారు. దుండగులు గోపాల్ ఖేమ్కాను పట్నా నడిబొడ్డున హత్యచేస్తే.. అక్కడికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని విమర్శించారు. ఆరేళ్ల క్రితం వ్యాపారవేత్త ఖేమ్కా కుమారుడిని ఇదేవిధంగా హత్యచేస్తే ఇప్పటికీ ఆ హంతకులను అరెస్టు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.



## సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో ఘర్షణ వాతావరణం


- నితిన్ గడ్కరీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 06:** రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాలు ప్రపంచంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రస్తుతం ఏ సమయంలోనైనా యుద్ధానికి దారి తీసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నాగ్‌పూర్‌లో ఆదివారం జరిగిన 'బియాండ్ బోర్డర్స్' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ద అగ్రరాజ్యాల నియంతృత్వం, నిరంకుశత్వం కారణంగా సమన్వయం, సామరస్యం, ప్రేమ కనుమరుగవుతున్నాయన్నారు. నేడు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఘర్షణపూరిత వాతావరణ ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య

మిగతావి 2లో

## డేంజర్‌లో శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు

- కొత్తవి ఏర్పాటు చేయకుంటే తుంగభద్ర గతే : కన్నయ్య నాయుడు





## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్


- మా'స్టార్స్'.. మీకు హేట్సాఫ్

**తొలి అక్షరం/విజయవాడ 06:-** ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తూ.. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చుదిద్దుతోంది ఏపీ ప్రభుత్వం. అయితే కొందరు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తూ అక్కడే క్వాలిటీ ఎడ్యుకేషన్

మిగతావి 2లో

## పేదల ఇంటి కలకు బాసటగా ఇందిరమ్మ ఇల్లు

- లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 06:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గృహ హక్కును హామీగా ఇచ్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా గృహావసరానికి ఎదురుచూసిన పేదల కలలకూ ఈ రోజు ఆరంభమైందని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు పేదల అభ్యున్నతిని పదే పదే వాయిదా వేసినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి బలహీనతలను గుర్తించి న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. పేదలకు ఇంటి ఆశ ఎక్కువ కాదని భావించిన గత పాలకుల వైఖరికి విరుద్ధంగా, తమ ప్రభుత్వం నిజమైన మార్పును తీసుకొచ్చిందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు వెచ్చించడం దేశ వ్యాప్తంగా ఒక మైలురాయిగా నిలుస్తుందని భట్టి వివరించారు. మొదటి దశలో నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఇందులో మధిర నియోజకవర్గం పెద్ద స్థాయిలో లబ్ధి పొందుతుందని తెలిపారు. ఇది ప్రజల జీవితాల్లో గౌరవభరితమైన మార్పును తీసుకువస్తుందన్నారు.భట్టి విక్రమార్క తమ ప్రభుత్వ సంక్షేమ శ్రేణి గురించి మాట్లాడుతూ, రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ,

మిగతావి 2లో

## రైతులపై బావబామర్దుల కపట ప్రేమ

- వరి వేస్తే ఉరి అన్నది ఎవరు?
- పంట నష్టపరిహారం ఎప్పుడైనా చెల్లించారా?:మంత్రి తుమ్మల
- మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావులను నిలదీసిన మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 06:** బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. వరి వేస్తే ఉరి అన్నది ఎవరు ? పంటనష్ట పరిహారం ఎప్పుడైనా చెల్లించారా? అని మంత్రి తుమ్మల ఆదివారం ఒక ప్రకటనలో నిలదీశారు. బావబామర్దుల తీరు చూస్తే వారు తీవ్ర నిరాశ నిస్పృహాలో ఉన్నట్లు స్పష్టమవు తుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో వారు రైతాంగాన్ని తప్పుదోవపట్టించే చర్యలను రైతన్నలు ఎప్పటికీ గుర్తించరని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ మొట్టమొదటి ప్రాధాన్యత అని, దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతావి 2లో



## రేవంత్ పాలనలో ఎరువులకూ కరవే.. కెటిఆర్



## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..

## గురుదక్షిణగా చంద్రబాబుకు 65 టిఎంసిలు..

- రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఫైర్
- ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం
- తక్షణమే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి
- పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు
- ఇవ్వాలి మాజీ మంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 06:** కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు విమర్శించారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మీద, బిఆర్ఎస్ మీద కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి లక్షలాది ఎకరాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. వారం పది రోజుల్లో ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలని, కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ నాయకత్వంలో కదులుతామని, అన్ని జిల్లాల రైతులతో వెళ్లి

మిగతావి 2లో

## సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో
# ఘర్షణ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధాలు జరుగుతున్నాయని.. ఏ సమయంలోనైనా యుద్ధం లాంటి పరిస్థితి తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఆయన ప్రశంసించారు. భారత్ బుద్ధుడి భూమి అని, ఇది ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. యుద్ధ సాంకేతికత ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ట్యాంకులు, సాంప్రదాయ విమానాలు ఉపయోగం తక్కువగా ఉందని.. అయితే మిస్సైల్స్, డ్రోన్‌ల వంటి ఆధునిక ఆయుధాలు ఎక్కువగా ఉపయోగపడుతు న్నాయని తెలిపారు. ఇప్పుడు మిస్సైల్స్‌ను జనవాసాలపై వేస్తున్నారని.. దాంతో మానవాళి రక్షించడం కష్టమవుతుంద న్నారు. ఇది ప్రపంచ స్థాయిలో చర్చించాల్సిన తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తుందని భావిస్తున్నారు. ఇలాంటి అనుమానాలను పటాపంచలు చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఆదర్శంగా నిలిచారు. టీచర్ల చొరవపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశాడు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలని కోరే మీరు, మీ పిల్లల్ని కూడా అదే పాఠశాలల్లో చేర్పించడం ఆదర్శనీయం అని లోకేష్ అన్నారు. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైనవని గవర్నమెంట్ స్కూళ్లలో చదివిన మీ పిల్లలు సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణలు. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు జడ్పీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బొంతు మధుబాబు, పంగిడిగూడెం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు బాబూ రాజేంద్రప్రసాద్, సోమరాజుచెరువు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వీరవాసరపు బాలకరుణాకరరావులకుఅభినందనలుతెలియజేస్తున్నాను అని వెల్లడించారు.

## పేదల ఇంటి కలకు బాసటగా ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళల కోసం వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాల్లో ఇప్పటికే 93 లక్షల కుటుంబాలకు ఈ పథకాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

## డేంజర్‌లో శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు

### - కొత్తవి ఏర్పాటు చేయకుంటే తుంగభద్ర గతే : కన్నయ్య నాయుడు



**తొలి అక్షరం/శ్రీశైలం :వజులై 06:** (శ్రీశైలం ) పదో గేటు నుంచి నీరు లీకేజ్ అవుతున్న నేపథ్యంలో నేడు శ్రీశైలం ప్రాజెక్ట్ ను గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు పరిశీలించారు. . ఆనకట్ట రేడియల్ క్రస్ట్‌గేట్ల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన పదో నంబర్ గేట్ ద్వారా వచ్చే లీకేజీ వల్ల ఇబ్బందేమీ లేదన్నారు. గేటు నుంచి నీటి లీకేజీ 10శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. రేడియల్ క్రస్ట్ గేట్లకు క్రమం తప్పకుండా పెయింటింగ్ వేయాలని సూచించారు. మరో ఐదేళ్లకైనా రేడియల్ క్రస్ట్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుంగభద్ర పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ఆనకట్ట నుంచి 60 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని, దాని వల్ల శ్రీశైలం ఆనకట్టకు ప్రమాదం లేదన్నారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ ల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన అధికారులకు సూచించారు.

## ప్రయాణికులకు శుభవార్త.. ద.మ. రైల్వే కీలక నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 06:** ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు 48 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. జూలై 9వ తేదీ నుంచి సెప్టెంబర్ 25 వరకూ వివిధ రోజుల్లో ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయి. తిరుపతి నుంచి హిసార్ మధ్య బుధ, ఆదివారాల్లో 12 ప్రత్యేక రైళ్లు, కాచిగూడ నుంచి తిరుపతి మధ్య ప్రతి గురు, శుక్రవారాల్లో 8 ప్రత్యేక రైళ్లు, నరసాపూర్ నుంచి తిరువణ్ణమలైకి మధ్య బుధ, గురువారాల్లో 16 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఈ రైళ్లకు అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించినున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైళ్ల వివరాలను దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

## రైతులపై బావబామర్దుల
# కపట ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలనే కోటి మూడు లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమా నికి ఖర్చు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని ఆయన వివరించారు. తమ ప్రభుత్వంలో రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందుతున్నాయని, పల్లెల్లో సంతోషం వెల్లివిరుస్తుంటే బిఆర్ఎస్ నాయకుల కళ్ళల్లో కారం కొట్టినట్లుగా ఉందన్నారు. **నాడు రైతుబంధు లేదు రుణమాఫీ లేదు** ధనిక రాష్ట్రంగా ఉన్న కాలంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు దఫాలుగా, రుణమాఫీ 2018 మొత్తాన్ని ఆఖరి సంవత్సరంలో ఎన్నికల ముందు సగం మందికి చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మంత్రి తుమ్మల ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లు ఒకేదఫా రుణమాఫీ చేసి 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు బంధు తో పాటు గత రెండు పంట కాలాలలో రూ.13,500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు. ఇటీవల తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుభరోసా నిధులు జమ చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. **పోర్టల్‌లో ఎరువుల నిల్వలు** రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందంటూ అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారని, కేంద్ర ప్రభుత్వం పోర్టల్‌లో ఎరువుల నిల్వల వివరాలు చూసుకుని మాట్లాడాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆగస్టు మాసానికి సరిపడా ఎరువులను ముందుగానే సరఫరా చేయాలని తాము కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో అంటే ఎరువుల వినియోగము అధికంగా ఉండే పంటకాలంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించలేమన్న ఒకే ఒక్క కారణం తో ముందు జాగ్రత్తగా కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సకాలం లో సరఫరా చేయమని అడుగుతున్నామని వివరించారు. **ఆర్థిక ఇబ్బందులున్న రైతు ప్రాధాన్యత** రైతులకు సంబంధించిన ప్రతి విషయానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఆర్థికపరంగా ఎన్ని సమస్యలున్నప్పటికీ హామీలన్నిటిని నిర్దిష్ట సమయంలోనే అమలు చేస్తూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. **కేంద్ర పథకాల మోకాలడ్డింది ఎవరు** కేంద్ర ప్రభుత్వ పథకాలకు బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్లలో రాష్ట్రం వాటా చెల్లించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా అడ్డుకున్నది ఎవరని మంత్రి తుమ్మల ప్రశ్నించారు. మీరు చేసిన అరకొర రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనమైన చేకూరిందా ? రైతు బంధు డబ్బులను రెండున్నర నెలల లోపు ఎప్పుడైనా ఇచ్చారా ? రైతుబంధు పేరుతో మీరు ఎగొట్టిన పథకాలు ఎన్ని ? గత ఐదు సంవత్సరాలలో పంట నష్టపరిహారం రైతులకు ఎప్పుడైనా చెల్లించారా ? యాంత్రికరణ పథకానికి తూట్లు పొడిచింది మీరు కాదా ? పచ్చి రొట్ట విత్తనాల సబ్సిడీలను కూడా బకాయిలు పెట్టింది మీరు కాదా ? అని మంత్రి తుమ్మల మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావును నిలదీశారు.

## గురుదక్షిణగా చంద్రబాబుకు
# 65 టిఎంసిలు..

(మొదటి పేజీ తరువాయి)

కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది.. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులుతాం..వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతామని ఉద్ఘాటించారు. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కెసిఆర్ చెప్పారని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని విడిచిపెట్టం అని, ప్రజాశక్తిలో ఉన్న బలం ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేతలతో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ,నీళ్ల విలువ తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే ఆ నీళ్లను మలుపుకునే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటారని, నీళ్ల విలువ తెలియని నాయకులు పాలకులుగా ఉండటం వల్ల తెలంగాణ ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని అన్నారు. **ఈసారి కూడా ఆంధ్రకు నీళ్ళొదిలే ప్రయత్నం** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణాలో అతి తక్కువ నీళ్లు వాడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీష్‌రావు తెలిపారు. చంద్రబాబుకు గురుదక్షిణ కింద 65 టిఎంసిలను రేవంత్ రెడ్డి ఎపికి ధారా దత్తం చేశారని ఆరోపించారు. కృష్ణ నీళ్లను ఆంధ్రకు వదిలిపెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని విమర్శించారు. చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న చీకటి ఒప్పందం ఏంటి..? అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించి ఆంధ్రలో మూడో పంటకు నీళ్లు వదిలారని, ఈసారి కూడా ఆంధ్రకు నీళ్ళొదిలే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు మోటర్లు ప్రారంభించక పోతే వేలాదిమంది రైతులతో ప్రాజెక్టు వద్దకి వెళ్లి మోటర్లు ఆన్ చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదే పదే పాలమూరు బిడ్డ అని పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, కానీ పాలమూరు రైతుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. శ్రీశైలంలో వరద 36 రోజుల కిందనే శ్రీశైలంలో వరద వచ్చిందని, ఇన్ని రోజులైనా ఇప్పటివరకు కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయలేదని పేర్కొన్నారు. **రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు** కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మంచి వర్షాలు పడుతున్నాయని, మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు విత్తనాలు వేసే పరిస్థితి లేదని, వేసిన విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేదని తెలిపారు. చాలాచోట్ల ప్రాజెక్టుల కింద నారుమడ్లు పొయ్యాలా..వద్దా..అని ఆలోచిస్తున్నారని అన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటుతున్నాయని, వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాగునీటికే కాదు పలు జిల్లాల్లో త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మంచి వర్షాలు కురవడం వల్ల కృష్ణ, గోదావరి నదుల్లో మే నెలలోనే వరదలు వచ్చాయని, ఈ వరదను ఒడిసి పట్టి రిజర్వాయర్లు, చెరువులు, చెక్ డ్యాములు నింపుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్విచ్ఛాఫ్ మోడ్‌లో ఉందని, నీళ్లను ఒడిసిపట్టడంతో నిర్లక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాలం కాకపోయినా, వర్షం పడకపోయినా కృష్ణ, గోదావరి వరద నీళ్లను ఒడిసి పట్టుకుంటే రెండు పంటలకు నీరందించే అవకాశం ఉందని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రాజెక్టులలో మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెక్ డాములు, చెరువులు నింపుకునే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రులు బిఆర్ఎస్‌పై బురద జల్లడంలో పోటీపడుతున్నారని, తమపై నీలాప నిందలు వేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.రిజర్వాయర్లు ఉన్నాయని పేర్కొన్నారు. నీళ్లు ఎత్తుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి..? అని ప్రశ్నించారు. ఈ రిజర్వాయర్లలో నీళ్లు నింపి పెట్టుకుంటే లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండే అవకాశం ఉంటుందని తెలిపారు. **ఎన్‌డిఎస్‌ఎ ఒక కాళేశ్వరం పైనే పనిచేస్తుందా?** మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉందని, నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడిగారు. ఇప్పుడు కాళేశ్వరం మోటర్లు ప్రారంభిస్తే 15 జిల్లాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. వెంటనే కాళేశ్వరం మోటర్లు ప్రారంభించి రిజర్వాయర్లు నింపి రైతులకు మొదటి పంటకు నీళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కింద రైతులు నారుమళ్ళు పోయాలా.. వద్దా అనే అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోందని నిలదీశారు. కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మత్తులు చేయమంటే ప్రభుత్వం 19 నెలల నుంచి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మేడిగడ్డకి మరమ్మత్తులు చేయాలని, కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి నీళ్లు ఎత్తిపోసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఎన్‌డిఎస్‌ఎ దేశం మొత్తం పనిచేస్తుందా.. ఒక కాళేశ్వరం పైనే పనిచేస్తుందా? అని ప్రశ్నించారు. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డిఎస్‌ఎ ఎందుకు పోలేదని ప్రశ్నించారు. ఐదు రోజుల్లో తెలంగాణకు వచ్చి నివేదికలు ఇస్తారు కానీ ఐదు సంవత్సరాలైనా పోలవరం విషయంలో స్పందించరని అన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి బంధానికి ఇది నిదర్శనం అని ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్ కలవకపోతే ఎస్‌ఎల్‌బిసి కుప్పకూలి దాని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారితే ఎందుకు ఎన్‌డిఎస్‌ఎ వెళ్లలేదని నిలదీశారు. ఎన్‌డిఎస్‌ఎ పేరుతో కాళేశ్వరం విషయంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారని అడిగారు. ఎస్‌ఎల్‌బిసికి ఒక న్యాయం కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఒక న్యాయమా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగటు రైతుగా ఆలోచించి మేడిగడ్డతో సంబంధం లేకుండా మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్షయ పాత్ర లాంటిదని, దాన్ని తక్కువ చేసి చూపించడం, కాళేశ్వరాన్ని పక్కకు పెట్టి రాజకీయాలు చేయాలని మీరు అనుకుంటే రైతులు క్షమించరని హరీష్‌రావు అన్నారు. **కెటిఆర్ చర్చకు రమ్మంటే.. రేవంత్ ఢిల్లీకి వెళుతున్నారు** రైతుల సంక్షేమంపై మంగళవారం(జులై 8) కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిని చర్చకు రమ్మన్నారని ఆయన ఢిల్లీకి వెళుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. తన సవాల్ గురించి ఏమైనా అంటే ఢిల్లీలో ఉన్నా చెప్పొచ్చని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## రేవంత్ పాలనలో ఎరువులకూ కరవే.. కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 06:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు . రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. . కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరవు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై కేటీఆర్ ట్విట్ చేశారు.ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సిగాచీ పేలుడు ఘటనలో మరొకరు కన్నుమూత

- 41కి చేరిన మృతుల సంఖ్య



**తొలి అక్షరం/పటాన్ చెరు,జులై 06:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ ఆదివారం మృతి చెందారు. దీంతో ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు.కాగా, మరోవైపు, శిథిలాల కింద లభించిన మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగించే పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. తమ వారి

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..

- హెచ్చరించిన ఐఎండీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 06:** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచి 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, వికారాబాద్ సహా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# ఘనంగా మొహరం సంబరాలు

● డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



**తొలి అక్షరం/డోర్నకల్ జూలై 6:** డోర్నకల్ మండల పరిధిలో వెన్నారం గ్రామంలో మొహరం పర్వదినాన్ని గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పీరిల ఉత్సవాలకుడిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ హాజరయ్యారు.పీరీల సావడి నూతనంగా నిర్మించడంతో గ్రామస్తుల కోరిక మేరకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పీరీల ముజావర్, గ్రామస్తులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా సావిడి చివరి దశ సిమెంట్ పనులకు తన వంతు సహాయం అందించనున్నట్లు డాక్టర్ వివేక్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ. స్థానిక ప్రజానీకానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.ప్రజలందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారుతొలుత గ్రామ శివారులో స్థానికులు డప్పు సప్పులు పేరీలతో డాక్టర్ వివేక్ ఘన స్వాగతం పలికారు.ఈ క్రమంలో స్థానికుడు కొప్పుల సత్యనారాయణ(జర్నలిస్టు) కుటుంబ సభ్యులు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు

# కొమ్ములవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ శంకుస్థాపన

● మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్



**తొలి అక్షరం/నరసింహులపేట జూలై 6:** నరసింహులపేట మండలం లోని కొమ్ములవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు మరియు మంజూరు పత్రాలు అందించిన మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ తెలిపారు అనంతరం ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే 10 రెట్లు అభివృద్ధిని 15 నెలలలోనే అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుంది. పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణ వంటి కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది 2029 వరకు కేంద్రంగా ఉన్న అబ్జర్వర్లు ప్రతి కార్యకలాపంలో భాగస్వామ్యులవుతారని స్పష్టం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధోనికని రామ్మూర్తి, మైదం వీరయ్య, ఉంగరాల మధు, డొనికెని ఉపేందర్, దేనికని రామారావు, కృష్ణ,రాంపల్లి శ్రావణ్ , చీర శ్యామ్, వీరయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట మరమ్మత్తు పనుల ప్రారంభం

● నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో చెరువు కట్ట మరమ్మత్తు పనులను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చేన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి శ్రవణ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల కనకయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడంపాక ప్రకాశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల కిష్టయ్య, కోలా నరేష్,ఇదంపాక అన్వేష్,సముద్రాల మల్లయ్య,పూచేరి యాకయ్య,కొమ్ము దయాకర్, మాజీ ఎంపీటీసీ రామ్మూర్తి, గాజుల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 6:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, సోదరుడు పెండ్యాల శ్రీనివాస్ అర్చన దంపతుల కుమార్తె సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసిఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కెవి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్ వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మరబోయిన రమేష్, మాంకల రత్నం, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ మండల సంఘటన పర్వ్ సంస్థగత నిర్మాణ సమావేశం

● మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు భాస్కరచారి ఆధ్వర్యంలో...





**పెద్దవంగర జులై 6 (తొలి అక్షరం):** మండల కేంద్రంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించన మండల సంఘటన పర్వ్-సంస్థగత నిర్మాణం 2025 సమావేశనికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ విచ్చేసి మండల సంస్థ గహక్త నిర్వహణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ పి. శ్రీమాన్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సాయిని ఝాన్సీ, ఎం డి రహీం , తొర్రూరు అర్బన్, రాయపర్తి కొడకండ్ల మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ నూనె అనీల్ పులిగిల్ల ఉపేందర్ , జిల్లా నాయకులు నవీన్,తలారి సోమన్న,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్,ఎస్టీ మోర్చ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు ముద్రబోయిన రాము, కొయ్యడీ ముఖేశ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు జలగం ఆనంద్ ,పరికర యాకయ్య, జాటోత్ వెంకన్న,బీజే వై ఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్,బాత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ , గణేష్,వీరస్వామి, రంజిత్,హరీష్,అన్వేష్, వెంకటనారాయణ. దాసు,కార్యకర్తలు వంశీ,సాయిరాం, వివేక్, సంతోష్ ,ప్రశాంత్ ,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష రూపాయల విలువ గల 4 ఫోన్లు బాధితులకు అప్పగించిన ఎస్ఐ సురేష్




**తొలి అక్షరం/నర్సింహులపేట జులై 6:** కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 1,00,000/- రూపాయల విలువ గల 4 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు భాదితులకు అందజేసినట్లు స్థానిక. ఎస్సై సురేష్ తెలిపారు. అనంతరం ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై DOT (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) CEIR పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని SI సురేష్ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ (https://www.ceir.gov.in) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో ఉంటా0 సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు మనకోసంఅని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు.పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు పోలీస్ టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పాత విద్యార్థులు కలుసుకున్నారు... పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు

● 2006-09 డిగ్రీ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 06:** షాద్ నగర్ పట్టణంలోని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ డిగ్రీ కళాశాలలో 2006-09 బి.ఎస్.సి.(ఎం.పి.సి) విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి అనుభవాలను పంచుకోవడం, ఆత్మీయంగా కలవడం బాగుందని ఉపాధ్యాయులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ అందరూ కలిసి మెలిసి ముందుకు సాగాలని కోరారు.




# రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడును కలిసిన యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 6:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావు గారిని రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రామచందర్ రావు కొత్త బాధ్యతలపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎబివిపి యువ నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నాలుగు దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లుతూ గొప్ప నాయకుడిగా ఎదిగిన రామచందర్ రావు గారు, బీజేపీని మరింత బలపరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయడం ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పరస్పర గౌరవం సమాజంలో సామాజిక సమరసతకు బలాన్నిస్తుందనీ అనిల్ కుమార్ తెలిపారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీల ఎంపికలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 06:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఎ ఆర్ చెస్ అకాడమీ, కృష్ణ నగర్, భగీరాధ కాలనీ లో ఈ నెల జులై 06 అదివారం నా జరిగిన మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన్ చందరగా పోటీలు నిర్వహించిన్నారు.అధిక సంఖ్యలో పాలొగొన్నా చందరగా క్రీడాకారులు ఓపెన్ విభాగలో మొదటి స్థానంలో ఆర్.రాజ శ్రీనాథ్, ద్వితీయ స్థానంలో పి. భాస్కర్,మూడో స్థానంలో బి. శ్రీ వర్ధన్ గౌడ్, నాలుగు స్థానంలో వి. లాస్య శ్రీ గెలుపొంది క్రీడాకారులను జిల్లా స్థాయి చదరంగ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. గెలిపింద క్రీడాకారులకు ట్రోఫీలు మరియు మెడల్స్ అందజేయడం జరిగింది. అదే విధంగా ఈ నెల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారు. మహబూబ్ నగర్ జిల్లా చెస్ కార్యదర్శి మంగ్య, చీఫ్ ఆర్బిటర్ వానరసి జగన్, హేమంత్, భాస్కర్, చెస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు,తదితరులు పాలొగొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన భాజపా నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 06:** నేడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు షాద్ నగర్ మున్సిపాలిటీలో పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అందే బాబయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, మఠం రుషికేశ్ , షేరి విష్ణువర్ధన్ రెడ్డి, జంబుల నరసింహులు, మల్చలం రాము, రామకృష్ణ,కాసోజు శివ, పసుపుల ప్రశాంత్, నందు, కే ఆంజనేయులు, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు



**తొలి అక్షరం/పాపన్నపేట జులై 06:** పాపన్నపేట మండలంలో మొహరం ( పీర్ల పండుగ) ఆదివారం ఘనంగా ముగిశాయి. మండలంలోని మల్లంపేట్, రామతీర్థం, ముద్దపూర్, లింగయి పల్లి, కుర్తివాడ తోపాటు తదితర గ్రామాల్లో పీర్ల పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుల మతాల కతీతంగా తెలంగాణ యాసలో చుట్టూ తిరుగుతూ పాటలను పాడారు. పదవరోజు పీర్లలాను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించి సాయంత్రం చెరువుల వద్దకు తీసుకెళ్లి శాంతింప జేశారు. భక్తులు భారీ ఎత్తున హాజరై పీర్లలకు కుడుకలు దట్టీలు సమర్పించారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఆదివారంతోమొహరం వేడుకలు ముగిసాయి

## ఆలేరులో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 06:** గుడ్ మార్నింగ్ ఆలేరు" మార్నింగ్ వాక్ లో ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని పలు వార్డుల్లో ఉదయం 6:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలియ తిరిగారు. ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ పనుల యొక్క పురోగతిని తెలుసుకున్నారు. ఆలేరు పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పనులను పరిశీలించారు.

## యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ

**- శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై06:** యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ నియామకం అయ్యారు. నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవర్ రెడ్డి మంగ సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగ సత్యనారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫలాంబరిగా దర్శనమిచ్చిన ఏడుపాయల వన దుర్గ్గామాత

**● ఆషాడ మాసం రెండవ ఆదివారం కావడంతో భారీగా తరలి వచ్చిన భక్తులు**



**తొలి అక్షరం/పాపన్నపేట, జులై 6:** ఆషాడమాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గాభవాని మాతను ఫలాంబరి రూపంలో రకరకాల ఫలాలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక రీతిలో చూపరులను ఆకర్షించే విధంగా అలంకరించారు. ఆషాడ మాసం పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బ్రహ్మచారి, బత్తినిరాజు, నర్సింలు, వరుణాచారి, నరేష్, యాదగిరి, మహేష్, దీపక్, తదితరులు ఏర్పాటు చేశారు. వేదపండితులు శంకర శర్మ, పార్థివ శర్మ ,రాము , శేఖర్ నాగరాజు తదితరులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఫలాంబరిదేవిగా అలంకరించడానికి పలు రకాల పండ్లను బహుకరించిన దాతలు యశోద, నర్సింగ రావు, పురాణ ఫుల్ ఇప్పించడం జరిగిందిఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ చర్యలు చేపట్టారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి 124 జయంతి సందర్భంగా మొక్కలు నాటిన భాజపా నాయకులు





**తొలి అక్షరం/పాపన్నపేట జులై 06:** నేడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124 జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు స్థాపించిన జనసంగ్ తర్వాత భారతీయ జనతా పార్టీగా అవతరించి కేవలం రెండు సీట్లతో మొదలై ఈరోజు మూడోసారి దేశాన్ని ప్రగతి పథంలో ముందు నడిపిస్తుందని నరేంద్ర మోడీ గారి సారథ్యంలో భారతదేశం ప్రగతి పథంలో దూసుకు వెళ్తుందని రానున్న ఎన్నికలలో నరేంద్ర మోడీ గారి స్ఫూర్తితో తెలంగాణలో కూడా బిజెపి జెండా రెపరెపలాడుతుందని నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు బి. కొండ రాములు, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఓబిసి మోర్చా అధ్యక్షుడు వడ్ల బాగేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ గౌస్, మండల నాయకులు దుర్గయ్య, రాంబాబు, అన్నారం రాజు, శంకరయ్య, మరియు బీజేవైఎం నాయకులు చెవుల శ్రావణ్, కుక్కుల రాజు, ప్రవీణ్, అశోక్, నాగ, మల్లేష్, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## షాబాద్ మండల అధ్యక్షులు దయాకర చారి ఆధ్వర్యంలో రేగడి దోసాడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక

**● ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ● గ్రామ కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ చారి ఉపాధ్యక్షులుగా కురుమ శ్రీశైలం**





**తొలి అక్షరం/షాబాద్, జులై 06:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం రేగడి దోసాడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొని కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ కృష్ణన్న గత 45 సంవత్సరాలుగా బీసీల హక్కుల సామాజిక న్యాయం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు అభివృద్ధి సాధించే విధంగా అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు మండల స్థాయిలో పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు ఉన్నావంటే అది ఆర్ కృష్ణ అన్న కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు అదే బాటలో బర్క కృష్ణన్న గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని అందుకే మహిళా కమిటీలను సైతం ప్రోత్సహిస్తూ మహిళలకు ప్రాధాన్యత కనిపిస్తున్నామని అన్నారు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని అన్నారు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఉపాధ్యక్షులు షాద్నగర్ బీసీ సేన మహిళా జక్కుల జలజ, జయ శ్రీకాంత్, స్రవంతి రాజ్, షాబాద్ యువజన విభాగ అధ్యక్షులు అజయ్ కుమార్ మధుసూదన్ బండ కుమార్ మల్లేష్ మచ్చేందర్ రాఘవేందర్ మహేందర్ విట్టల్ బీసీ సేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బంజారాల సిత్లా పండుగను ఘనంగా జరుపుకోవాలి

**● వరంగల్ జిల్లా లంబడా ఐక్య వేదిక (లైవ్ ) అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి గోరుబంజారా లు ప్రతిసంవత్సరం పెద్ద పూశల మొదటి మంగళవారం 08/07/25. తారీకు గోర్ బంజారా ప్రజల మొదటి పవిత్రమైన ప్రకృతిని జంతు, జీవ రాశులను, పంటలు సమృద్ధిగా పండాలని, జరిపే పండుగను గోర్ బంజారా ప్రజలు వారి వారి తండాలలో సీత్లా పండుగను ఘనంగా జరుపుకో వాలని, వరంగల్ జిల్లా (లైవ్) లంబడా ఐక్యవేదిక అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్ పిలుపునిచ్చారు. గోర్ బంజారా ప్రజలు ప్రకృతిని ఆరాధించి,పాడి, పంటలుజంతు, జీవ, వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే ప్రతి గోరుమాటి ప్రజలు సీత్ల పండుగను జరుపుకొని,బంజారా సంస్కృతిని పరిరక్షించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న యువతరానికి లంబాడా సాంస్కృతి, సాంప్రదాయాలను కనుమరుగు కాకుండా మన పెద్దలు యొక్క ఆచర సాంప్రదాయాలను అనుసరించే, విధంగా గోరు బంజాలు పాటించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీ మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్.

## త్యాగాలకు ప్రతీక ఈ పీర్ల పండుగ

**● షాద్ నగర్‌లో ఘనంగా పీర్ల ఊరేగింపు**

**● కుల మతాలకు అతీతంగా హాజరవుతున్న ప్రజలు**

**● భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**






**తొలి అక్షరం/ఫరక్ నగర్,జులై 06:** కులమతాలకు అతీతంగా నిర్వహించే మొహరం పండుగ ఇస్లామిక్ నూతన సంవత్సరంలోని మొదటి నెలలో ఈ పండుగను జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు నిలబెట్టిన పీర్లను మతసామరస్యాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై ఘనంగా నిర్వహించుకునే పీర్ల ఊరేగింపుకు ఫరూఖ్ నగర్ మండల కేంద్రం వేదికయ్యింది. షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరక్ నగర్ మండల కేంద్రంలో పీర్ల పండుగను ముస్లింలతో పాటు హిందువులు ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు. ఫరక్ నగర్ లో మొత్తం 8పీర్ల మసీదులలో మధ్యాహ్నం నుంచి ఒక్కో పీర్ ఊరేగింపుగా బయలుదేరడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. కలిసిమెలిసి నిర్వహించుకుంటున్న ప్రజలు తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. మసీదులో పీర్ల చావిడిలా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఇస్లాం ధర్మ ప్రవచనాలు మహమ్మద్ ప్రవక్త బోధనలను వివరించారు. మొహరం మానవ విలువలు, న్యాయం, ధర్మ కోసం నిలబడటం, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం వంటి సందేశాలను ఇస్తుందని హుస్సేన్ త్యాగం ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నది వారు పేర్కొన్నారు. షాద్నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్ నిర్వహించారు.

## దేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత విద్య

**● ఉచిత విద్య అందించడమే డిఎస్ఎఫ్ఐ లక్ష్యం: జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్**

**● ఎస్ఎఫ్ఐ నుండి డిఎస్ఎఫ్ఐలో వివిధ జిల్లాల నుండి భారీ చేరికలు**

**● అనంతరం జెండా,లోగో,మెంబర్ షిప్ స్కానర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ వివేక్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 6:** దేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత విద్య అందించాలని, విద్యారంగంలో అసమాన తలను తొలగించడమే డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డీఎస్ఎఫ్ఐ లక్ష్యమని అ సంఘం జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ తెలిపారు.. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్తక సంఘం హాల్లో నిర్వహించిన విద్యార్థి సభలో డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నుండి వివిధ జిల్లాల ప్రతినిధులు డిఎస్ఎఫ్ఐ సంఘంలో చేరారు. వారిని కండువగప్పి ఆహ్వానించారు.. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఇకపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని, దేశంలో రాష్ట్రంలో విద్యారంగా వ్యతిరేక విధానం అవలంబిస్తున్న ప్రభుత్వాలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.. జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, ఇప్పటికి దేశంలో ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు... యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగంలో అసమానతలను తొలగించడం కోసం ప్రతి ఒక్కరు డిఎస్ఎఫ్ఐ జెండా పట్టాలని, ఈ దేశానికి దిక్సూచి డిఎస్ఎఫ్ఐ కాబోతుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో వున్న 8000 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను సైతం విడుదల చేయాలని, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగమే కీలకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు బుర్ర వీరభద్రం, కెలోత్ సాయి కుమార్,శాంతి కుమార్,గూగులోతు సూర్య ప్రకాష్,అజ్మీరా వెంకట్,దేవేందర్,ఎర్ర దిలీప్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,విష్ణు నాయక్, సోమన్న,వెంకన్న,శివ వర్మ,జవహర్, మోహన్, వీరేష్,అనిత,భవ్య,శ్రావణిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 06:** ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేయూత అందిస్తున్నారు.2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి, ప్రతిభ పురస్కారాల ప్రధానం. మొదటి స్థానం సాధించిన వారికి 15000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 10000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన వారికి 7500 రూపాయలు నగదు బహుమతి ప్రధానం. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 189 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతిని అందజేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి( కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రోత్సాహం కలిగిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని రాజగోపాల్ రెడ్డి మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రోత్సాహం మిగతా విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు.ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ధ్యేయంగా రాజగోపాల్ రెడ్డి పనిచేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముందుకు వెళ్తున్నారు మీ అందరి తోడ్పాటుతో అది సాధ్యమవుతుందని నమ్ముతున్నాను.రాజగోపాల్ రెడ్డి చిన్నప్పటినుండి గవర్నమెంట్ స్కూలులో చదివారు అని నేను(లక్ష్మి) నర్సరీ నుండి ప్రైవేట్ స్కూలులో చదివాననీ అన్నారు.నేను రాజగోపాల్ రెడ్డి అంత క్వాలిటీగా మాట్లాడలేకపోయా దీన్ని బట్టి చెప్పొచు గవర్నమెంట్ స్కూల్స్ క్యాపబిలిటీ ఏంటో అని అన్నారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పైన ఎన్నో సమీక్షలు చేశాం. కానీ ఇదే మంచి కార్యక్రమం. మనం సంపాదించుకున్న ధనం పోతుంది, కానీ మనం చదివిన జ్ఞానం ఎటు పోదు.చదువుకున్న వ్యక్తి పదిమందికి సహాయంగా ఉంటాడు.చదువు లేకపోవడం వల్లనే అజ్ఞానంతో సమస్యల వలయంలో చిక్కుకుని పోతున్నారు. మద్యానికి బానిస అవుతున్నారు. పేదలు కాయ కష్టం చేసుకుంటూ తమ సంపాదనలో 75% పిల్లల చదువుకే ఖర్చు చేస్తున్నారు.





ప్రైవేటు పాఠశాలల్లో చదివించడం ఒక స్టేటస్ లాగా భావిస్తున్నారు. ఆలోచన నుండి బయటపడేయడానికి ఈ కార్యక్రమం అని అన్నారు.పేదల చదువుకు గత ప్రభుత్వం చేసిన దానికంటే ఎక్కువగానే ఖర్చుచేసి ప్రభుత్వం ముందుకు వెళు తుంది. దాంట్లో భాగంగానే నియోజకవర్గంలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం.ప్రభుత్వ విద్య బలోపేతంపై దానిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ఇప్పటికే చాలా సమీక్షలు చేశాం. నియోజకవర్గ వ్యాప్తంగా 330 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 9500 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. మేమంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళమే. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నాం. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్లంతా కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాళ్లే. కొన్నేండ్లుగా పరిపాలించిన ప్రభుత్వాలు విద్యపైన ఎక్కువ నిధులు కేటాయించలేదు.బడి అంటే గుడితో సమానం. పాఠశాలకు పంపించామని తమ బాధ్యత అయిపోయిందని పేరెంట్స్ అనుకోవద్దు. ఉపాధ్యాయులు 50% బాధ్యత తీసుకుంటే మిగతా 50 శాతం పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలి. పిల్లలతో మాట్లాడడానికి పేరెంట్స్ సమయాన్ని కేటాయించాలి. అప్పుడే మెరుగైన సమాజాన్ని నిర్మించిన వాళ్ళమైతాం.సోషల్ మీడియా వచ్చాక ఆన్లైన్ గేమ్ లకు బానిసలుగా మారి పిల్లలు చెడు వైపు వెళ్తున్నారు.మారిన ప్రపంచంలో పేరెంట్స్ పిల్లల్ని ఒక కంట కనిపెడుతూ ఉండాలి. ఉదయం నుండి రాత్రి వరకు పిల్లలు ఎక్కడ తిరుగుతున్నారని గమనిస్తూ ఉండాలి.స్నేహితుల పట్ల, బంధువుల పట్ల,సమాజం పట్ల ఏవిధంగా ఉండాలని నేర్పించాల్సింది తల్లిదండ్రులే.ప్రభుత్వ బడి అంటేనే ఎవరు పంపివ్వము అంటున్నారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయడానికి 100% నేను మీకు సపోర్ట్ చేస్తా.. ప్రభుత్వ బడులలో సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మీది. నియోజకవర్గ వ్యాప్తంగా 43 ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాము. ఈ 43 పాఠశాలల్లో 20వేల మంది విద్యార్థులు తగ్గకుండా చదివే లాగా మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాం. నేను, ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులందరం కష్టపడి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలి.ఈ కార్యక్రమం ఇప్పటితో ఆగిపోదు ప్రతి సంవత్సరం నిర్వహిస్తాము. మేము 9 మంది సంతానం మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని పెంచింది.ఊరందరూ లేవక ముందే మా అమ్మ లేచేది, అందరూ పడుకున్న తర్వాత మా అమ్మ పడుకునేది.మా అమ్మ కష్టాన్ని కళ్లారా చూసిన నేను మా అమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను. మీ పిల్లల భవిష్యత్తు కోసం ఏ సలహా ఇచ్చిన నేను స్వీకరిస్తాను. ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగించే విధంగా ముందుకు వెళ్దాం. పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు. మొదటి స్థానం వచ్చినవారికి 15000, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 10000, తృతీయ స్థానం వచ్చిన వారికి 7500 వేల రూపాయలు ఇస్తున్నాం అని అన్నారు. లేచింది నిద్ర లేచింది మహిళా లోకం దద్దరిల్లింది పురుష ప్రపంచం అంటూ పాట పాడిన రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు మీకు అండగా ఉంటుంది. విద్యార్థులకు సహకారం అందించడానికి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుంది.నగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలు అందజేసిన స్కూళ్లు మరియు విద్యార్థుల వివరాలు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 పాఠశాలలు 189 మంది విద్యార్థులు.మునుగోడు మండలం 8 పాఠశాలలు 24 మంది విద్యార్థులు.చండూరు మండలం 7 పాఠశాలలు 21 మంది విద్యార్థులు.నాంపల్లి మండలం 5 పాఠశాలలు 16 మంది విద్యార్థులు. మర్రిగూడ మండలం 9 పాఠశాలలు 27 మంది విద్యార్థులు. గట్టుపల్ మండలం నాలుగు పాఠశాలలు 13 మంది విద్యార్థులు.చౌటుప్పల్ 21 పాఠశాలలు 64 మంది విద్యార్థులు. నారాయణపూర్ 8 పాఠశాలలు 24 మంది విద్యార్థులు నగదు బహుమతితో పాటుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

# మానుకోట గడ్డపై పురుడు పోసుకున్న మరో ఉద్యమం



**● నూతన డి ఎస్ ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ● మా సంగం ఎవరికి వ్యతిరేకం కాదు సమస్యలపై అన్ని సంఘాలతో కలిసి ప్రయాణిస్తాం ● మానుకోటలో జిల్లా వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసిన డాక్టర్ వివేక్**






**తొలి అక్షరం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని ఎల్లంపేట గ్రామంలో జన విజ్ఞాన వేదిక జై వి వి రాష్ట్ర నాయకులు లింగంపల్లి దయాకర్ దయానంద్ వారి తండ్రి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బిక్షపతి స్వర్గస్తులైన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారుఅనంతరం మరిపెడ మండలంలోపర్యటనమరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో వడ్లకొండ గని (వీరన్న)అనే నిరుపేద యువకుడు మరణించినట్లు వారి అనుచరుల ద్వారా తెలియగానే వెంటనే అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు అనంతరం చలో ఎస్ సి ఆర్ మహా పాదయాత్ర కరపత్రాలు ఆవిష్కరించాడుఅనంతరం డోర్నకల్ మండల పరిధిలో వెన్నారం గ్రామంలో మొహరం పర్వదినాన్ని గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పీరిల ఉత్సవాలకుడిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ హాజరయ్యారు.పీరీల సావడి నూతనంగా నిర్మించడంతో గ్రామస్తుల కోరిక మేరకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పీరీల ముజావర్, గ్రామస్తులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా సావిడి చివరి దశ సిమెంట్ పనులకు తన వంతు సహాయం అందించనున్నట్లు డాక్టర్ వివేక్ హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ. స్థానిక ప్రజానీకానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.ప్రజలందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారుతొలుత గ్రామ శివారులో స్థానికులు డప్పు సప్పులు పేరీలతో డాక్టర్ వివేక్ ఘన స్వాగతం పలికారు.ఈ క్రమంలో స్థానికుడు కొప్పుల సత్యనారాయణ(జర్నలిస్టు) కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు అనంతరం ఈనాటి నవభారత నిర్మాతలు విద్యార్థులే DSFI జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ ఇతర సంఘాల నుండి DSFIలో భారీ చేరికలు - ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి హాజరైన విద్యార్థి ప్రతినిధులు దేశానికే దిక్సూచి కానున్న DSFI భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఇప్పటికే కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్,ఢిల్లీ రాష్ట్రాలలో విద్యార్థి ప్రతినిధులు అంతా డిఎస్ఎఫ్ఐ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు త్వరలో ఢిల్లీ కేంద్రంగా జాతీయ సమావేశాలు ఏర్పాటుకు సిద్ధం కానున్న DSFI సంఘం చేరికల కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం నుండి బుర్ర వీరభద్రం,యుగంధర్, సంజీల్,మహేష్, వెంకటేష్, సంజయ్, -ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అజ్మీరా వెంకట్,అల్లేపు సాయి,హరీష్, వంశీ కృష్ణ, మహబూబాబాద్ నుండి ఎర్ర దిలీప్,మంద సాయి,విష్ణు మరో 100 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు. DSFI రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్, శ్రీకాంత్,దేవేందర్, అనితా,భవ్య, శ్రావణి LHPS రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,సోమన్న,విష్ణు, నాయక్,శివ వర్మ, ప్రవీణ్ కుమార్ శ్రీ శైలం వెంకన్న జవహర్,మోహన్ ,వీరేష్ విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుడు జంపాల యాదయ్య కుటుంబానికి 1 క్వింటా బియ్యం

**- అందచేసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 06:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో 2 వార్డులో ఇటీవల మరణించిన జంపాల యాదయ్య వారి కుటుంబానికి ఆదివారం రోజున మాజీ సర్పంచ్ మరియు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ 100 కేజీల బియ్యం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండపురం గణేష్ గౌడ్, ఊదరి నరసింహ ,మాజీ సర్పంచ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్, కొమ్ము లక్ష్మయ్య, జంపాల ముత్యాలు, వెంకటరెడ్డి , సుర్వి మహేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# విలేకరి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మార్కెట్ కమిటీ



మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల కలం నుంచి వెలువడిన కవిత విలేకరి.సమస్త మానవాళి మనుగడ కోసం నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..! పెరుక పోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..! మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను కలంతో సమాజం ముందు వుంచుతు, వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...పత్తిపాటి మంజుల కవయిత్రి.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/కాజీపేట జులై 6:** కాజీపేట చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని ఆదివారం మాదిగ మహా జనుల వేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ అలాగే మాదిగ మహా జనుల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త కర్త హరిత విప్లవంలోను కీలక భూమి పోషించిన నాయకుడు సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరూరి సాంబయ్య, బొక్క స్వామి, కుమ్మరి కోటి లింగం, గడ్డం నరహరి, కొడవటి రవి, గబ్బెట ఎల్లేష్, కుమ్మరి కోటిలింగం, మాచర్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు



# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 6:** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయెదులు బాబు జగజ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని మథర్ తేరిసా సెంటర్ లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన.. కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్, రామచందర్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ,పిట్టల రాము టిడిపి మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు,జిల్లా అంబేద్కర్ అద్యక్షులు కామ సంజీవరావు ,టిడిపి పట్టణ యవత నాయకులు దోంతు నరేశ్, వీరస్వామి పాల్గొన్నారు.

# దరువు అంజన్నను సన్మానించిన విపంచి ఫౌండేషన్ సభ్యులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 6:** తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతి కమిటీ సలహాదారునిగా దరువు అంజన్న నియామకం అయినందుకు వారిని విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించినారు

# రేణుకా ఎల్లమ్మకు రజత కవచ అలంకరణ ఉత్సవం


**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం**

**తొలి అక్షరం/సంగారెడ్డి జూలై 06 :** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వ హించిన రజత కవచ అలంకరణ ఉత్సవానికి ముఖ్యఅ తిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం ఆలయ పరిధిలో గల హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, తలారి రాములు, రవి గౌడ్, జగదీష్లు పాల్గొన్నారు.

# ఈ నెల 10 వరకు స్పాట్ అడ్మిషన్ దరఖాస్తు చేసుకోవాలి

**- ప్రిన్సిపాల్ మేకల రమేష్**

**తొలి అక్షరం/చిట్యాల, జులై 6 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాల (మోడల్ స్కూల్లో) 10 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని ఫస్ట్ ఇయర్ 2025-26 గాను ఎంపీసీ. అండ్ బైపిసి. సీఈఃస లో విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల కళా శాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు



# ఈ పాపం ఎవరిది?

**● ఆముద అంజయ్య ఇంటిదగ్గర అటు ఇటు ప్రమాదకరమోరీలు**








**గుంతలు తీసి చాలా కాలం గడిచింది ప్రమాదం జరిగేదాకా ఇలా ఎంతకాలం అని అముద అంజయ్య ఆవేదన**

**తొలి అక్షరం/రామన్నపేట:** రామన్నపేట మండలంలో రోడ్డు కిరువైపుల ప్రమాదకరమైన సమస్య గూర్చి పట్టించుకునే నాధుడే కరువాయే రామన్నపేట మజీద్ దగ్గరలో లక్ష్మాపురం వేములకొండకు రోడ్డు మార్గం లో కుడి వైపు ఎడమవైపు రోడ్డుకు ఇటు అటు గుంతలు తొవ్వి బండలుప్రక్కన యమపురి పొంచి ఉంది ఏ టైమును ఏమి జరుగుతదో.! ప్రమాదకరమైన అయోమయ పరిస్థితి పొంచి ఉన్నది ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని నాకు పట్టి లేదు అన్న పరిస్థితి గుర్తొస్తుంది.పెద్ద పెద్ద వెహికిల్స్ అటు ఇటు బిస్సతిప్పిన కాని పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఇక్కడ ఉన్నది.ఇలా ప్రమాదం ఉన్నది ప్రమాదం జరుగుతున్నవి అని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని నిమ్మకు నీలెత్తినట్లే శ్రద్ధ పెట్టెదిలేదు పని చేయించేది లేదు అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ రోడ్ సైడ్ దృష్టి పెట్టి ఈ రోడ్డు గుంతలు ప్రమాదకరంలో ఉన్న మోరీలను త్వరగా బాగు చేయించి ప్రయాణికులు ప్రమాదంలో పడకుండా చూడాలని ఆముద అంజయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు.

# శాంతియుతంగా మొహర్రం పండగ వేడుకలు

- పట్టణం సీఐ విజయ్ కుమార్
- పీర్ల పండగ ఊరేగింపుకు 30 మంది పోలీస్ బందోబస్త్
- బందోబస్త్‌లో ఒక సీఐ, 5మంది ఎస్ఐలు, 25 మంది కానిస్టేబుల్స్
- ఫరూఖ్ నగర్ మండల పరిధిలో 26 పీర్లు ఊరేగింపు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 06:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూక్నగర్ మండలంలో పీర్ల పండుగను (మొహరం) శాంతియుతంగా జరుపుకున్నారని షాద్నగర్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం పీర్ల ఊరేగింపు సందర్భంగా ఫరక్ నగర్ మండల కేంద్రంలో సీఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. పీర్ల ఊరేగింపు అనంతరం సిఐ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... పండుగను పురస్కరించుకొని మండలంలో 26 పీర్లను నిలబెట్టారని, అన్ని ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా, సమరస్యంగా పీర్ల పండుగ జరుపుకున్నారని ఆయన వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా ఐకమత్యంగా వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం ఒక సీఐ, ఐదు మంది ఎస్ఐ లు, 25 మంది కానిస్టేబుల్ తో కలిపి బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం ఇదే సమయానికి ఇక్కడ చార్జ్ తీసుకోవడం జరిగిందని ఆయన పీర్ల ఊరేగింపు సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ బందోబస్ లో ఎస్సై శరత్, ఏ ఎస్ ఐలు, కానిస్టేబుల్స్ తదితరులు ఉన్నారు.

# బాపూజీ జీవితం యువతకు మార్గదర్శకం

**- బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్**

**తొలి అక్షరం/సంగారెడి జూలై 06 :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని, పటాన్‌చెరులోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్.ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రేమతో 'బాపూజీ'గా పిలిచే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సంగ్రామంలో విశేషంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర ప్రభుత్వాలలో కీలక హోదాల్లో పనిచేసి ఒక విలక్షణ పరిపాలనదక్షుడిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు అని పేర్కొన్నారు. ప్రత్యేకించి దేశంలోని షెడ్యూల్డ్ కులాలు, బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి అమోఘం. నేటి యువతకు, ప్రజాప్రతినిధులకు ఆయన జీవితం ఒక ఆదర్శంగా నిలుస్తుంది అని బి ఆర్ ఎస్ నాయకులు ప్రిథ్వీరాజ్ కొనియాడారు.




# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు
- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే గారు లేకపోవడంతో కార్యాలయం గేటుకు వినతిపత్రం అందజేత




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా, జూలై 06:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యాలయం గేటు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ల విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు కొలిపాక వీరేందర్ మరియు మరిపెడ మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు ధోని రాజేష్ చరణ్ ప్రతాప్ సంతోష్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం

**● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి: పటాన్చెరులో షర్బత్ పంపిణీ**





**తొలి అక్షరం/సంగారెడ్డి జూలై 06 :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు.పటాన్చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా బీరప్ప బోనాలు

**● హాజరైన తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆర్టీఐ సాధన కమిటీ సెక్రటరీ కొంగంటి రాజుకుమార్**


**తొలి అక్షరం/హుజురాబాద్, జూలై 06 :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండలం ఉప్పల్ మేజర్ గ్రామపంచాయతీలో శని వారం రోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.శివసత్తుల పూనకాలు, బీరప్ప వారసుల డోలు సప్పుళ్లు, ఊరంతా హోరెత్తిన వాయిద్యాల మధ్య ఈ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. బోనమెత్తిన కురుమ సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఉత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తీన్మార్ మల్లన్న టీం ఇన్‌ఛార్జి, హనుమకొండ ఆర్టీఐ సాధన కమిటీ సెక్రటరీ కొంగంటి రాజుకుమార్ కురుమ ప్రత్యేకంగా హాజరయ్యారు. కుమారస్వామి, హర్షవర్ధన్, నాగరాజు, శివరాం, రాము, శివకుమార్, శివ, మనివర్ధన్, వంశీ, మహేష్, కార్తీక్, కుల సంఘ పెద్దలు, ఆడబిడ్డలు, సోదర సోదరీమణులు, ఉప్పల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బీరప్ప బోనాలను విజయవంతం చేశారు.



# తొలి అక్షరం పత్రికకు చారిత్రక గుర్తింపు

**● పత్రికా రంగంలో నూతన అధ్యాయం ● చీఫ్ ఎడిటర్ పస్తం సైదులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు ● ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై6:** పత్రికా రంగంలో 'తొలి అక్షరం' సరికొత్త చరిత్రను లిఖించిందని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు కొనియాడారు.సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ప్రభుత్వ అధికార సంస్థ అయిన ఆర్ఎన్ఐ (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) నుండి తొలి అక్షరం పత్రికకు అధికారిక గుర్తింపు లభించింది.తొలిసారిగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అనే మూడు భాషల్లో పేపర్ ప్రచురణకు తొలి అక్షరం పత్రిక అనుమతి పొందడం పత్రికా రంగంలోనే ఓ గౌరవనీయమైన, అరుదైన మైలురాయి గా నిలుస్తుంది.ఈ చారిత్రక గుర్తింపుతో, 'తొలి అక్షరం' ఇప్పుడు 'ఈనాడు', 'సాక్షి', 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్ర ప్రభ' వంటి సుప్రసిద్ధ దిన పత్రికల సరసన నిలిచేం దుకు మార్గం సుగమం చేసుకుంది. నిరంతరం ప్రజల ముందుకు ప్రతి రోజూ పత్రికను అందు బాటులోకి తీసుకురా వడానికి లభించిన ఈ అనుమతి తొలి అక్షరం వ్యవస్థాపకులు,చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు దూరదృష్టికి, నిరంతర కృషికి నిలువెత్తు నిదర్శనం. చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు తన తొలి అక్షరం పత్రికకి మూడు భాషలలో పత్రికను ముద్రించడానికి అనుమతి పొందడం నిజంగా ప్రశంసనీయం.ఇది కేవలం ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. పత్రిక ద్వారా సమగ్ర,బహుభాషా వార్తా సేవలను అందించడంలో ప్రజలకు,రాజకీయ నాయ కులకు, ప్రజాప్రతినిధులకు అన్ని వర్గాల వారికి అందుబాటులో చేరువైతు ఉన్న అంకితభావాన్ని ఈ విజయం స్పష్టం చేస్తుంది.తొలి అక్షరం బృందానికి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నను. త్వరలోనే ఈ పత్రిక రోజువారీగా ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందిం చుకుని, విశేష అభిమానాన్ని పొందాలని ఆశిస్తు న్నాం.పత్రికా స్వేచ్ఛకు, బహుభాషా జర్నలిజానికి ఇది గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందని విశ్వసిస్తున్నాం. మరోసారి, మా సంపూర్ణ మద్దతుతో తొలి అక్షరం పత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



# వెయ్యి స్తంభాల దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జూలై6:** వెయ్యిస్థంభాల గుడిలో పవిత్రమైన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి తో కలిసి హనుమకొండలోని ప్రసిద్ధ వెయ్యి స్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంపదతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ ఏకాదశి పర్వదినాన్ని విశిష్టంగా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.పూజకు ముందు, ఆలయ ప్రధాన అర్చకులు నాయిని దంపతులకు పూర్ణ కుంభంతో, వేద మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ పూర్తైన తర్వాత, ఆలయ వారసులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు.ఆ తర్వాత, నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రసాద వితరణలో పాల్గొన్నారు. భక్తులకు స్వహస్తా లతో ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ వారితో కలిసి భక్తిపూర్వకంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# వైద్య పండిట్" బిరుదు గ్రహీత రామడుగు వీరభద్రాచారి


**● ఘనంగా తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం తొలి వార్షికోత్సవం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై6:** తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు దిగ్విజయంగా ముగిశాయి.జూలై 4, 5, మరియు 6 తేదీలలో యాదగిరిగుట్టలోని అఖిల భారత పద్మశాలి అన్నసత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన ఈ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ మహో న్నత వేడుకలకు ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు, తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య హాజరైయ్యారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణా,కేరళ,కర్ణాటక , తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ సహా వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పారంపర్య వైద్యులు, వైద్య పండితులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు, తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారు వైద్య రామడుగు వీరభద్రాచారి కి గౌరవ పురస్కారం లభించింది.గత నలభై ఐదు సంవత్సరాలుగా పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా విశేష అనుభవం సంపాదించి, వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చాలా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను ఆయనకు "వైద్య పండిట్" బిరుదును ప్రదానం చేశారు. తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు, మరియు ప్రముఖ పారంపర్య వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా వైద్య రామడుగు వీరభద్రాచారి ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఈ వార్షికోత్సవం పారంపర్య వైద్య విధానాలకు మరింత గుర్తింపునిస్తూ, భవిష్యత్తులో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించడానికి స్ఫూర్తినిచ్చింది.








PAARAMPARYA VAIDYA MAHA SANGAM
Telangana.
VAIDYA PANDITHA
Vaidya Ramadugu Veerabhadra Chary
Traditional Healer, Kammam.
This is hereby honoured with
Paaramprya Vaidya Mahasangam
Award in appreciation of his and family's dedication in rendering the noble services to the needy people.
Given in the National Traditional Healers Training Workshop, at Yadgirigutta, Telangana on 04th to 6th July 2025.
Dontha Yatri Maha Rushi, President, Paaramparya Vaidya Mahasangam, Telangana
Dr. Panthulu Raghupathi M.D. (Ay.), Professor & HOD (Rtd.), PG Dept. of Panchakarma, Dr. BRKR Govt. Ayurveda Colige Hyderabad

# పారంపర్య వైద్య సేవకు పస్తం సాంబకు ఘన సత్కారం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జూలై 6:** తెలంగాణా రాష్ట్రంలో పారంపర్య వైద్య పద్ధతులు మరియు వాటిని ప్రజలకు అందిస్తున్న నిపుణులను గౌరవించేందుకు ఆలేరు నియోజకవర్గ విప్ ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య,తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు,ప్రముఖ పారంపర్య వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పారంపర్య వైద్య రంగానికి విశేష సేవలందిస్తున్న పస్తం సాంబని శాలువ, షీల్డ్ (జ్ఞాపిక), ప్రశంసాపత్రం తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాంబ పస్తం మాట్లాడుతూ...సన్మాన కార్యక్రమం కేవలం వ్యక్తులను గౌరవించడం మాత్రమే కాదు, అంతరించి పోతున్న కొన్ని పారంపర్య వైద్య పద్ధతులను పునరుజ్జీవింపజేయడానికి మరియు వాటి ప్రాముఖ్య తను ప్రజలకు తెలియజేయడానికి ఒక వేదికగా నిలిచింది. తరతరాలుగా వస్తున్న జ్ఞానాన్ని, వైద్య నైపుణ్యాన్ని సమాజానికి అందిస్తున్న ఎందరో నిస్వార్థ సేవకులను గుర్తించడం ద్వారా, ఈ రంగంలో మరిన్ని సేవలు అందించడానికి ప్రోత్సాహం లభిస్తుందనీ సాంబ పస్తం తెలియజేశారు

# పారంపర్య వైద్య సేవకు పస్తం సైదులుకు ఘన సత్కారం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై6:** తెలంగాణా రాష్ట్రంలో పారంపర్య వైద్య పద్ధతులు మరియు వాటిని ప్రజలకు అందిస్తున్న నిపుణులను గౌరవించేందుకు ఆలేరు నియోజకవర్గ విప్ ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య,తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి,ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు,ప్రముఖ పారంపర్య వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పారంపర్య వైద్య రంగానికి విశేష సేవలందిస్తున్న పస్తం సైదులుని శాలువ, షీల్డ్ (జ్ఞాపిక), ప్రశంసాపత్రం తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పస్తం సైదులు మాట్లాడుతూ....పారంపర్య వైద్య మహా సంఘం సన్మానించేందుకు అర్హులను ఎంపిక చేయడంలో కొన్ని నిర్దిష్ట ప్రమాణాలను పాటించిందనీ తెలిపారు.ఇందులో సుదీర్ఘకాల సేవ, వైద్య రంగంలో విశిష్టమైన కృషి, సమాజానికి అందించిన తోడ్పాటు, రోగుల నమ్మకాన్ని చూరగొనడం,పారంపర్య వైద్య జ్ఞానాన్ని తదుపరి తరాలకు అందించడంలో చొరవ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు అని అన్నారు. **పారంపర్య వైద్యం – భవిష్యత్తు దిశ:** ఆధునిక వైద్యంతో పాటు, ప్రజలు ఇప్పుడు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం వంటి పారంపర్య వైద్య పద్ధతుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సన్మాన కార్యక్రమాలు పారంపర్య వైద్యం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతాయనీ తెలిపారు.అలాగే ఈ రంగంలో కొత్త తరం వారిని ఆకర్షించి, తెలంగాణలో పారంపర్య వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరిపి, ఈ అద్భుతమైన వారసత్వాన్ని పరిరక్షించుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు.

# ఉచిత హొమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై6:** ప్రజారోగ్యాన్ని మెరుగు పరచాలనే సంకల్పంతో స్టూడెంట్స్ ఫర్ సేవ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రామంతాపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒక ఉచిత హొమియో వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కొనసా గుతుంది. హొమియోపతి వైద్య చికిత్స అవసర మున్న వారందరికీ ఈ శిబిరం ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించబడతాయి. "ఆరోగ్యవంతమైన సమాజం కోసం మా వంతు కృషి"లో భాగంగా స్టూడెంట్స్ ఫర్ సేవ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. అనేక దీర్ఘకాలిక మరియు తాత్కాలిక ఆరోగ్య సమస్యలకు హొమియోపతి సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ ఈ ఉచిత వైద్య శిబిరానికి హాజరుకావాలని నిర్వాహకులు కోరుతు న్నారు. మీ స్నేహితులకు, బంధువులకు మరియు ఇతరులకు ఈ సమాచారాన్ని తెలియజేసి, ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించగలరనీ వారు కోరారు.




# దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసినటువంటి మహానుభావులు బాబు జగ్జీవన్ రామ్...


**● కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడ చైర్మన్**

**తొలి అక్షరం/కరీంనగర్,జూలై6:** మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, వెన్న రాజ మల్లయ్య, కొర్వి అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వర్తించడమే కాకుండా 30 సంవత్సరాలుగా కేబినెట్లో వివిధ పదవులు నిర్వహించి రికార్డు నెలకొల్పిన వ్యక్తి అని, దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసినటువంటి మహానుభావులు వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ నాయకులం, కార్యకర్తలం నడుస్తామని వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని, వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్,బొబ్బిలి విక్టర్ కల్వల రాంచందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, దండి రవీందర్, పోరండ్ల రమేష్, అబ్దుల్ భారీ, నెల్లి నరేష్, మాదాసు శ్రీనివాస్, మంద మహేష్, బషీర్ ఉద్దీన్, గాలి అనిల్ కుమార్, మాదాసు శ్రీనివాస్,దుబ్బ నీరజపాల్గొన్నారు.



# అఖండ 2 కోసం సర్ ప్రైజింగ్ యాక్టర్..!

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 సినిమా చేస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలతో వస్తుంది. అఖండ సినిమా బ్లాక్ బస్టర్ కాగా దానికి కొనసాగింపుగా అఖండ 2 వస్తుంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో గోపీ ఆచంట, రామ్ ఆచంట భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అఖండ 2 లో కాస్టింగ్ నందమూరి ఫ్యాన్స్ తో పాటుగా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ తో పాటు సంయుక్త మీనన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో బాలీవుడ్ నటిని తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ సినిమా భజరంగి భాయిజాన్ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్ హర్షాలి మల్హోత్రా అఖండ 2లో ఛాన్స్ అందుకుంది. సినిమాలో ఒక మంచి పాత్రలో ఆమె నటిస్తుందని తెలుస్తుంది. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ మేకర్స్ ప్రకటించారు. అఖండ 2 లో హర్షాలి జనని అనే పాత్రలో కనిపించనుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సల్మాన్ తో నటించిన ఆమె ఇప్పుడు అఖండ 2 లో నటించడం మూవీ లవర్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. అఖండ 2 సినిమా పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న సందర్భంగా హర్షాలికి ఇది కలిసి వచ్చే పాత్ర అవుతుందని చెప్పొచ్చు. బోయపాటి శ్రీను అఖండ 2 విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వట్లేదు. బాలయ్య బర్త్ డే నాడు రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ ఫిక్స్ చేశారు. బాలయ్య ఫ్యాన్స్ కి మరోసారి ఐ ఫీస్ట్ అందించేలా అఖండ 2 ఉంటుందని తెలుస్తుంది. ఇక అఖండ 2 కోసం థమన్ మరోసారి డ్యూటీ ఎక్కేశాడని తెలుస్తుంది. సినిమాలో తెర మీద సీన్స్ కి అతను ఇచ్చే బిజిఎం నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. అఖండ 2 కాస్టింగ్ విషయంలో ఆడియన్స్ ని సినిమాపై మరింత ఆసక్తి పెంచేలా చేస్తుంది. మరి సినిమాపై పెరుగుతున్న ఈ అంచనాలు చూస్తుంటే పాన్ ఇండియా లెవెల్ లో అఖండ 2 సంచలనాలు సృష్టించేలా ఉందని చెప్పొచ్చు.



# కళ్లు చెదిరే విజువల్స్‌తో ప్రోమో

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్%ొ% క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన, సెన్సేషనల్ వెంచర్ మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసియు) కోసం చేతులు కలిపింది. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథకు జీవం పో స్తుంది. ఇది అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బేస్డ్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎ న్నడూ ప్రయత్నించని సినిమాటిక్ స్కేల్‌తో అల రించబోతోంది.దర్శకుడు అశ్విన్ కుమార్ దర్శ కత్వంలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మిస్తున్న మహావతార్ నరసింహ, మొదటి భాగం జూలై 25, 2025న ఐదు ప్రధాన భారతీయ భాషలలో అత్యాధునిక 3డి ఫార్మాట్‌లో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టే ప్రమాదం ఉన్న హిరణ్యకశిపుడిని పరిచయం చేస్తుంది. కళ్లు చెదిరే విజువల్స్, అద్భుతమైన సంగీతం, కాలాన్ని ప్రతిధ్వనించే పౌరాణిక వైభవంతో ఈ ప్రోమో అధర్మం రాజ్యమేలుతున్న యుగం యొక్క తీవ్రతను చూపిస్తోంది.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్



లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# శృతితో విభేదాలు లేవు

## -అడివి శేష్





టాలీవుడ్ హీరో అడివి శేష్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్' సినిమా నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై వస్తున్న వదంతులకు ఆయన స్వయంగా తెరదించారు. చిత్ర బృందంతో విభేదాల కారణంగానే శృతి ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని అడివి శేష్ స్పష్టం చేశారు. కేవలం డేట్ల సర్దుబాటు సమస్య వల్లే ఈ మార్పు జరిగిందని ఆయన వివరించారు.ఈ విషయంపై అడివి శేష్ మాట్లాడుతూ, "శృతి హాసన్ మరో ప్రతిష్ఠాత్మక చిత్రం 'కూలీ'లో నటిస్తుండటంతో మా సినిమాకు డేట్స్ కేటాయించడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండు సినిమాల షూటింగ్స్ ఒకేసారి రావడంతో ఆమె 'డెకాయిట్'కు పూర్తిస్థాయిలో సమయం ఇవ్వలేకపోయారు. అందుకే పరస్పర అంగీకారంతోనే ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. మా మధ్య ఎలాంటి గొడవలు గానీ, మనస్పర్థలు గానీ లేవు" అని తేల్చిచెప్పారు. ఈ ప్రకటనతో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలకు ముగింపు పలికినట్లయింది.షేనియల్ డియో దర్శకత్వంలో 'డెకాయిట్' సినిమా ఒక ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మొదట ఈ చిత్రంలో అడివి శేష్ సరసన శృతి హాసన్‌ను కథానాయికగా ఎంపిక చేసి, కొంత భాగం చిత్రీకరణ కూడా జరిపారు. అయితే అనూహ్యంగా ఆమె తప్పుకోవడంతో, ఆమె స్థానంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌ను తీసుకున్నారు.ప్రస్తుతం ఈ చిత్రంలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై ఎలా ఉండబోతుందనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అడివి శేష్ తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాతో కూడా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.